క్లుప్తంగా

బాబు జగ్జీవన్‌రాం విగ్రహావిష్కరణ



బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ సిద్ధరాములు, సర్పంచ్ ప్రీతి

నిజాపేట(మెదక్): మండల పరిధిలోని నంది గామ గ్రామంలో బుధవారం డాక్టర్ బాబు జగ్జీవన్ రాం నూతన విగ్రహాన్ని మండల ఎంపీపీ సిద్ధరాములు, సర్పంచ్ ప్రీతి ఆవిష్కరించారు అనంతరం గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట సొసైటీ చైర్మన్ చంద్రం, ఉపసర్పంచ్ రాజ్యం, ఎంపీటీసీ సురేశ్, గ్రామ కార్యదర్శి ఆరీఫ్ హుస్సేన్, సంపత్, మాజీ సర్పంచ్ బాలయ్య, బ్రహ్మం, మాజీ కో ఆప్షన్ అబ్దుల్ అజీజ్, గ్రామస్తులు రమేశ్, నర్సింలు, రాజు, దాసు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం

నిజాంపేట(మెదక్): మండల పరిధిలోని జెడ్ చెరువు తండా గ్రామంలో బుధవారం పాలక వర్గం ఆధ్వర్యంలో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని గ్రామ పాలకవర్గ సభ్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అరుణ్ కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామస్తులు మంగ్యానాయక్, జగన్ నాయక్, రవీందర్ నాయక్, రాజు నాయక్, పంతుల్యా నాయక్, బాల్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చాముండేశ్వరీకి మహాభిషేకం



చాముండేశ్వరీ అమ్మవారికి అభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని చిట్కుల్ శివారులోని మంజీరా తీరాన వెలసిన చాముండేశ్వరీ అమ్మవారికి మహాభిషేకం నిర్వహించారు. మూడు రోజులు జరిగే అమ్మవారి 41వ వార్షిక ఉత్సవాల్లో భాగంగా బుధవారం అమ్మవారికి మహాభిషేకం నిర్వహించారు. చాముండేశ్వరీ సమితి, శాక్తమండల్ సభ్యులు పాల్గొన్నారు.

కరాటేలో ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న ఎంపీపీ సబిత

చిన్నశంకరంపేట(మెదక్): ఇంటర్నేషనల్ మర్షల్ ఆర్ట్స్ కరాటే పోటీల్లో నార్సింగి జెడ్పీపాఠశాల విద్యార్థులు ప్రణతి, గీతిక, శరణ్య ప్రతిభను కనబర్చి గోల్డ్‌మోడల్ పొందడంతో పాటు ప్రశంస పత్రం పొందారు. దీంతో బుధవారం ఎంపీపీ సబిత విద్యార్థులను, కోచ్ సంపత్, పీడీ శ్రీధర్‌రెడ్డిలను అభినందించారు. హెచ్ఎం మురళిమోహన్, ఎంపీటీసీ సత్యనారాయణ, ఎంపీఓ నరేశ్ పాల్గొన్నారు.

బీమా అందిస్తాం

మెదక్ కలెక్టరేట్: జిల్లాలో ప్రమాదవశాత్తు మరణించిన మత్స్య కార్మికుల కుటుంబాలకు బీమా పరిహారం అందేలా చర్యలు చేపడుతామని మత్స్య శాఖ ఏడీ నర్సింహారావు హామీనిచ్చారు. పరిహారం అందించాలని కోరుతూ రెండు రోజులుగా జిల్లాలోని మత్స్య కార్మికుల కుటుంబాలు మెదక్ కలెక్టరేట్ ఎదుట రిలే దీక్షలు చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న మత్స్యశాఖ ఏడీ నర్సింహారావు, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు రాములు బుధవారం రిలేదీక్షల శిబిరాన్ని సందర్శించి వారితో మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా ముదిరాజ్ సంఘం నాయకులు సంగయ్య, మల్లేశం, మత్స్య కార్మిక కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

తూప్రాన్: విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ బుధవారం పట్టణంలోని బాలుర, బాలిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఈ నెల 11,12 తేదీల్లో జరిగే మహా సభల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సంగయ్య, ప్రధాన కార్యదర్శి వెంకట్రాంరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాజేంద్రప్రసాద్, మాజీ జిల్లా అధ్యక్షులు ముత్యాలు, మండలాధ్యక్షుడు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, మనోహరాబాద్ మండలాధ్యక్షుడు నర్సింగం, జిల్లా నాయకుడు నర్సింగరావు పాల్గొన్నారు.

చేసిన సేవలతోనే గుర్తింపు



కాడిపల్లి(నర్సాపూర్): బూరుగడ్డలో గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

పెద్దశంకరంపేట(మెదక్): ప్రజాజీవితంలో చేసిన సేవలే గుర్తింపునిస్తాయని ఎంపీపీ శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కమలాపూర్ గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వేణుగోపాల్‌గౌడ్, వైస్‌ఎంపీపీ లక్ష్మీరమేశ్, రైతుబంధు మాజీ అధ్యక్షుడు సురేశ్‌గౌడ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దత్తు, మాజీ సర్పంచ్‌లు బాబాగౌడ్, ఎస్.రాములు, నాయకులు పండరి, యాదగిరి, లక్ష్మాగౌడ్, కుంట్ల సంగయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని బూరుగడ్డ గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని పాఠశాల ఆవరణలో సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఓంప్రకాష్, ఉపాధ్యాయులు కృష్ణ, యాదగిరి, ఎస్ఎంసీ చైర్మన్ మల్లేశం, వైస్‌చైర్మన్ మల్లేశం, శ్రీకాంత్, గొల్ల భిక్షం, నర్సింలు, శేఖులు తదితరులు పాల్గొన్నారు.

బొడ్మట్‌పల్లిలో ..

టేక్మాల్(మెదక్): మండలంలోని బొడ్మట్‌పల్లి గ్రామంలో సర్పంచ్, పాలకవర్గ సభ్యులను సన్మానించారు. అనంతరం సర్పంచ్ స్వరూప ఉపాధ్యాయులు, పంచాయతీ కార్మికులు, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, వీఓఏలు తదితరులను సన్మానించారు. ఇందులో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో గ్రామాల అభివృద్ధి

హవేళిఘణాపూర్(మెదక్): బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్సీ శేరి సుభాశ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రం హవేళిఘణాపూర్ ఎంపీడీఓ కార్యాలయంలో సర్పంచ్‌లకు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయాంలో సీఎం కేసీఆర్ గ్రామాలను స్వచ్ఛతగా మార్చారని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీపీ శేరి నారాయణరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు మంద శ్రీహరి, లింగం, పద్మ, రాజేందర్‌రెడ్డి, యామిరెడ్డి, మహిపాల్ రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

మెదక్ మండలంలో..

మెదక్ మండల పరిషత్ కార్యాలయంలో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ లావణ్యరెడ్డి సర్పంచ్‌లను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ యమునరెడ్డి, వైస్ ఎంపీపీ ఆంజనేయులు, సర్పంచ్‌లు ప్రభాకర్, వికాస్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.



పెద్దశంకరంపేట(మెదక్): సర్పంచ్ రాములును సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు



హవేళిఘణాపూర్(మెదక్): సర్పంచ్‌లను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ శేరి సుభాశ్‌రెడ్డి



టేక్మాల్(మెదక్): బొడ్మట్‌పల్లిలో పాలకవర్గానికి సన్మానిస్తున్న గ్రామస్తులు

నిబంధనలు పాటించపోతే సీజ్ చేస్తాం

అల్లాదుర్గం సీఐ రేణుక హెచ్చరిక

అల్లాదుర్గం(మెదక్): నిబంధనలు పాటించకుండా నడిపిస్తున్న ప్రైవేట్ స్కూల్ బస్సులను సీజ్ చేస్తామని సీఐ రేణుక హెచ్చరించారు. బుధవారం అల్లాదుర్గం సర్కిల్ కార్యాలయంలో రేగోడ్, అల్లాదుర్గం, పెద్దశంకరంపేట, టేక్మాల్ మండలాల్లోని ప్రైవెట్ పాఠశాల యాజమాన్యులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆయా గ్రామాల నుంచి ప్రైవేట్ బస్సుల్లో విద్యార్థులు పాఠశాలలకు వెళ్తున్నారు. ఆ బస్సులకు ప్రమాదాల ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటికి డ్రైవర్లు కారణమవుతున్నారని పేర్కొన్నారు. బస్సులకు సంబంధించిన ధ్రువపత్రాలు అన్ని కలిగి ఉండాలన్నారు. ఆర్టీఏ నిబంధన ప్రకారం సీట్ల కెపాసిటీ మాత్రమే విద్యార్థులను బస్సులో ఎక్కించుకోవాలని చెప్పారు. పరిమితికి మించి బస్సుల్లో విద్యార్థులను తరలిస్తే బస్సును సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి, పాఠశాల యాజమాన్యులు పాల్గొన్నారు.

విద్యా సదస్సును విజయవంతం చేయండి

మనోహరాబాద్(తూప్రాన్): జిల్లా కేంద్రంలో ఈ నెల 4న జరిగే విద్యా సదస్సును విజయవంతం చేయాలని జిల్లా టీపీటీఎఫ్ అధ్యక్షుడు సంగయ్య కోరారు. బుధవారం మండల కేంద్రంతో పాటు, కాళ్లకల్, కూచారం, రామాయపల్లి ఉన్నత పాఠశాలలో పర్యటించి ఉపాధ్యాయులతో చర్చించారు. అనంతరం వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్‌రాంరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాజేంద్ర ప్రసాద్, మండల కమిటీ అధ్యక్షుడు నర్సింగం, నాయకులు ఉన్నారు.

రైతులకు పట్టాలు ఇవ్వండి

హవేళిఘణాపూర్(మెదక్): మండల పరిధిలోని బి.తిమ్మాయిపల్లి శివారులోని అనంతసాగర్ భూముల్లో సాగులో ఉన్న రైతులకు పట్టాలు ఇవ్వాలని బీజేపీ మండల ఉపాధ్యక్షుడు రుపేందర్ బుధవారం తహసీల్దార్ నారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనంతసాగర్ భూముల్లో మూడు తరాలుగా సాగులో ఉన్న రైతులకు పట్టాలు ఇవ్వడం లేదని ఆరోపించారు. రైతులకు వరిధాన్యం కొనుగోలు సమయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం అర్హులందరికీ పట్టాలు అందజేయాలని డిమాండ్ చేశారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ మండల ఉపాధ్యక్షుడు రుపేందర్

కన్యకాపరమేశ్వరి ఆలయంలో లక్ష పుష్పార్చన

రామాయంపేట(మెదక్): పట్టణంలోని వాసవీ కన్యాకాపరమేశ్వరీ ఆలయంలో బుధవారం లక్ష పుష్పార్చన నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణ, కార్యదర్శి అశోక్, కోశాధికారి శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ, కార్యదర్శి అశోక్, మహిళా కమిటీ అధ్యక్షురాలు శ్రీవాణి, కార్యదర్శి లావణ్య తదితరులు పాల్గొన్నారు.



లక్ష పుష్పార్చన చేస్తున్న భక్తులు

ఆలయ నిర్మాణ పనులు పరిశీలన

కొల్చారం(నర్సాపూర్): ఆలయాల పునర్నిర్మాణంతో హైందవ ధర్మం పెంపొందుతుందని, తద్వారా ప్రజలు సుభిక్షంగా ఉంటారని రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద సరస్వతీ స్వామి పేర్కొన్నారు. బుధవారం మండల మండల కేంద్రంలోని వీరభద్ర ఆలయం, ఎల్లమ్మ తల్లి ఆలయం సందర్శించి పూజలు నిర్వహించారు. గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పెద్దమ్మ ఆలయ నిర్మాణ పనులను పరిశీలించారు. స్వామి వారి వెంట సంగమేశ్వర్, వెంకటరమణ, పాండురంగ చారి, అంజయ్య, చంటయ్య, రాజాగౌడ్, అశోక్, కృష్ణగౌడ్, తదితరులు ఉన్నారు.



ఆలయ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న మాధవానంద స్వామి

బిల్లులు రాకున్నా గ్రామాభివృద్ధికి కృషి చేశాం

చిన్నశంకరంపేట(మెదక్): బిల్లులు రాకున్నా గ్రామ అభివృద్ధికి కృషి చేశామని మండలంలోని భాగీర్థిపల్లి సర్పంచ్ దయానంద్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మండలంలోని భాగీర్థిపల్లిలో నూతన పంచాయతీ భవనాన్ని సర్పంచ్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సాయాగౌడ్, ఎంపీటీసీ అనురాధ, మాజీ సర్పంచ్‌లు లక్ష్మణ్, నాగరాజు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజు పాల్గొన్నారు. అలాగే మండలంలోని వెంకట్రావుపల్లిలో సర్పంచ్ నర్సయ్య పంచాయతీ భవనం ప్రారంభించారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ



చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

వెల్దుర్తి(తూప్రాన్): వెల్దుర్తి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ స్వరూప రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం మండలంలోని ఆరెగూడెం గ్రామంలో కురమ సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన, బస్వాపూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం భవనం, వైకుంఠధామం, పంతులపల్లి సీసీ రోడ్డులను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్, తహసీల్దార్ తులసీరామ్, ఎంపీడీఓ వెంకటలక్ష్మమ్మ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలపై అవగాహన

పెద్దశంకరంపేట(మెదక్): విద్యార్థులు కష్టపడితేనే బంగారు భవిష్యత్ ఉంటుందని కస్తూర్బా విద్యాలయం ప్రిన్సిపాల్ నాగరాణి అన్నారు. బుధవారం ఎస్సెస్సీ విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

అంబేడ్కర్ అడుగుజాడల్లో నడవాలి



రేగోడ్ (మెదక్): అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ యాదగిరి



చిన్నశంకరంపేట(మెదక్): కామారంలో అంబేడ్కర్ విగ్రహం ఆవిష్కరిస్తున్న సీఐ వెంకటేష్

రేగోడ్ (మెదక్): అంబేడ్కర్ అడుగుజాడల్లో నడుచుకోవాలని జెడ్పీటీసీ యాదగిరి అన్నారు. మండలంలోని తిమ్మాపూర్, పోచారం గ్రామాల్లో బుధవారం అంబేడ్కర్, గాంధీ విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేడ్కర్ ఆశయాలను కొనసాగిద్దామని చెప్పారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు మున్నూరు కిషన్, ఎంపీపీ సరోజన, కోఆప్షన్ సభ్యుడు చోటుమియా, సర్పంచ్‌లు నిర్మల, సునీల్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు నాగిరెడ్డి, పీర్యానాయక్, శ్యాంరావ్ కులకర్ణి, దిగంబర్‌రావు, గాండ్ల నర్సింలు, మాజీ సర్పంచ్ గంజి సంగమేశ్వర్ పాల్గొన్నారు.

కామారంలో ..

చిన్నశంకరంపేట(మెదక్): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు మాసాయిపేట యాదగిరి అన్నారు. మండలంలోని కామారం గ్రామంలో సర్పంచ్ యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహాన్ని రామాయంపేట సీఐ వెంకటేష్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు మురళి, పాతూరి రాజు, ఉపాధ్యాయ సంఘం నాయకులు చెదల భాస్కర్, సత్యనారాయణ, ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు స్వామి గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు.

హక్కులను సద్వినియోగం చేసుకోవాలి

తహసీల్దార్ జ్ఞానజ్యోతి సూచన



శభాష్‌పల్లిలో పౌరహక్కుల దినోత్సవం



మాట్లాడుతున్న తహసీల్దార్ జ్ఞానజ్యోతి

వెల్దుర్తి(తూప్రాన్): భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మాసాయిపేట తహసీల్దార్ జ్ఞానజ్యోతి, వెల్దుర్తి ఎస్ఐ మధుసూదన్‌గౌడ్ పిలుపునిచ్చారు. మాసాయిపేట మండలంలోని కొప్పులపల్లి గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించి కులవివక్ష, రెండు గ్లాసుల పద్ధతి, దేవాలయాలకు వెళ్లకుండా అడ్డుకోవడం వంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. సమాజంలోని అందరూ సమానమేనని, కులం, మతం ఆధారంగా అసమానతలు పాటిస్తే చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో సర్పంచ్ కనకమ్మబాల్‌రెడ్డి, గిర్దావర్ ధన్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు సమన్యాయం

శివ్వంపేట(నర్సాపూర్): అన్ని వర్గాలకు సమన్యాయం జరిగినప్పుడు కులవివక్ష ఉండదని శభాష్‌పల్లి సర్పంచ్ పార్వతీ అన్నారు. బుధవారం మండలంలోని శభాష్‌పల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో వివిధ వర్గాల వారితో సమావేశం నిర్వహించారు. గ్రామంలో కుల వివక్ష అనే విషయాలపై అధికారులు గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్ఐ లు కిషన్, సునీల్, కార్యదర్శి వీణ, ఫీల్డ్ అసిస్టెంట్ దామోదర్, వార్డు సభ్యులు ఉన్నారు.

సమస్యలను నా దృష్టికి తీసుకురండి

మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్

నర్సాపూర్ రూరల్: నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో 15 వార్డులోని ఏ సమస్యలున్నా.. నా దృష్టికి తీసుకురావాలని మున్సిపల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్ గౌడ్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదో వార్డ్ చైతన్యపురి కాలనీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీలో ఏ సమస్యలున్నా.. తనకు తెలియజేయాలన్నారు. అదేవిధంగా కాలనీలో చిన్న చిన్న సమస్యలు రెండు రోజుల్లో పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు. నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించి భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్, కౌన్సిలర్ సునీత, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు పంబల్ల భిక్షపతి, ఆంజనేయులు గౌడ్, నాగేశ్ తదితరులు పాల్గొన్నారు.



కాలనీలో పర్యటిస్తున్న చైర్మన్ అశోక్‌గౌడ్

ఉచిత వైద్య శిబిరం

రామాయంపేట(మెదక్): మండలంలోని ఝాన్సి లింగాపూర్ గ్రామంలో బుధవారం ఆర్వీఎం ఆస్పత్రి వారు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లింగాపూర్‌తో పాటు చుట్టు పక్కల గ్రామాలకు చెందిన వారు డాక్టర్ల వైద్య సేవలను వినియోగించుకున్నారు. సర్పంచ్ జ్యోతి, వార్డు సభ్యులు శిబిరాన్ని సందర్శించారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంటలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈవైద్య శిబిరాన్ని రీజియన్ చైర్మన్ గుండాల రాధాకృష్ణ చేగుంట సర్పంచ్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ శిబిరంలో 316 మందికి మెడిసిటీ డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి 64 మందికి శస్త్ర చికిత్సల గురించి ఆస్పత్రికి తరలించనున్నట్లు అధ్యక్షుడు అనిల్ తెలిపారు. లయన్స్ ప్రతినిధులు శ్రీనివాస్, లింగమూర్తి, నాగరాజు, నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ క్రీడాకారుల ఎంపిక

మెదక్: జిల్లా కేంద్రంలో బుధవారం 9వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ క్రీడాకారులను ఎంపిక చేశారు. ఇందుకోసం ఉదయం 9 గంటలకు మెదక్ జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. సుమారుగా 280 మంది బాల బాలికలు పాల్గొన్నారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 25 మంది క్రీడాకారులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు. కార్యక్రమంలో మెదక్ జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి సుభాష్ చంద్రబోస్, మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి రాజేందర్, కోచ్ పృథ్వీ, సుమన్, పీటీలు చంటి, మమత, మెదక్ డిస్టిక్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి మధుసూదన్ పాల్గొన్నారు.

◆ దేశవ్యాప్త సమ్మె కరపత్రం ఆవిష్కరణ

మెదక్ కలెక్టరేట్: ఈనెల 16న నిర్వహించే దేశవ్యాప్త సమ్మె – గ్రామీణ బంద్‌లో కార్మికులు, ప్రజలంతా స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బి. బసవరాజు పిలుపునిచ్చారు. బుధవారం మెదక్ జిల్లా కేంద్రంలోని సివిల్ సప్లయ్ గోదాంలో హమాలీ కార్మికులతో కలిసి ఈనెల 16న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మె కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

◆ ఘనంగా స్వయం పరిపాలన

చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగి మండలంలోని శేరిపల్లి జెడ్పీపాఠశాలలో విద్యార్థులు స్వయంపాలన దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా హెచ్ఎంగా ప్రణయ్‌తేజ, డీఈఓగా శివలింగం, కలెక్టర్ పవిత్ర వ్యవహరించారు. ప్రతిభను కనబర్చిన విద్యార్థులను హెచ్ఎం శ్రీనివాస్, ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ స్వామి అభినందించారు.

◆ పల్లె దవాఖాన ప్రారంభం

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని చందంపేట గ్రామంలో బుధవారం పల్లె దవాఖానను సర్పంచ్ శ్రీలత, ఎంపీటీసీ శివకుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ అంజనేయులుగౌడ్, పీహెచ్ఎన్ రాణి మహనోహర్, హెల్త్ సూపర్‌వైజర్ నిర్మల, ఏఎన్ఎం రాజ్యలక్ష్మి, గ్రామ కార్యదర్శి పద్మ పాల్గొన్నారు.

◆ మురికి కాల్వ పనులు ప్రారంభం

నిజాంపేట(మెదక్): మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో బుధవారం జిల్లా పరిషత్ నిధులలో నూతన మురికి కాల్వల పనులను సర్పంచ్ నరసింహారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రమేశ్, రవీందర్, బొమ్మెన స్వామి, బొమ్మెన కిష్టయ్య, బాపురెడ్డి, కోతి రాములు, ఆకుల తిరుమల్, ఎల్లం, బ్యాగరి రాజయ్య పాల్గొన్నారు.

◆ వెల్దుర్తి ఎస్ఐగా నవతగౌడ్

వెల్దుర్తి (తూప్రాన్): వెల్దుర్తి నూతన ఎస్ఐగా నవతగౌడ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు వెల్దుర్తి ఎస్ఐగా పనిచేసిన మధుసూదన్‌గౌడ్ మెదక్‌కు బదిలీ అయ్యారు. రాజన్న సిరిసిల్ల నవతగౌడ్ వెల్దుర్తికి బదిలీపై వచ్చారు.

◆ గ్రామాల్లో కలిసిమెలిసి ఉండాలి

టేక్మాల్(మెదక్): గ్రామాల్లోని ప్రజలు ప్రతీ ఒక్కరు కలిసిమెలిసి ఉండాలని ఎస్ఐ రమేశ్ తెలిపారు. మండల కేంద్రం టేక్మాల్‌లో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడారు. ఇందులో ఎంపీడీఓ రియాజొద్దీన్, ఆర్ఐ సాయిశ్రీకాంత్, ఈఓ కమలాబాయి, నాయకులు భాస్కర్, సుధాకర్, పెంటయ్య ఉన్నారు.

◆ ఉచిత పశువైద్య శిబిరం

తూప్రాన్: మండలంలోని మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ విజయశేఖర్‌రెడ్డి హాజరయ్యారు. జిల్లాలో ఇప్పటివరకు 94 క్యాంపులను పూర్తి చేశామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌డీఏ ఏడీ రాంజీ, మండలం పశువైద్యాధికారి లక్ష్మి, వెటర్నరీ ఏఈ వెంకటయ్య, ఉప సర్పంచ్ ఆంజనేయులుగౌడ్, లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ రాధాకృష్ణ, సుభేందర్, గోపలిమిత్ర జిల్లా సూపర్‌వైజర్ సత్యనారాయణ, గోపలమిత్ర అధ్యక్షులు అశోక్, రామస్వామి, శ్రీనివాస్, శేఖర్ మల్లేష్, రామకృష్ణ, చిరంజీవి రైతులు పాల్గొన్నారు.

◆ హత్యకేసు నిందితుడి మిస్సింగ్

చేగుంట(తూప్రాన్): హత్యకేసుకు సంబంధించిన నిందితుడి ఆచూకీ లభించడం లేదని రామాయంపేట సీఐ వెంకటేశం తెలిపారు. బుధవారం నిందితుడి మిస్సింగ్ వివరాలను సీఐ విలేకరులకు వివరించారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. 2018లో జరిగిన ఓ హత్యకేసులో చేగుంట మండలం రుక్మాపూర్ గ్రామానికి చెందిన మధిరం ప్రవీణ్ నిందితుడిగా ఉన్నాడు. ఈకేసు వాదనలు కోర్టులో కొనసాగుతున్నాయి. ఈసంవత్సరం జనవరి 22 నుంచి కోర్టు వాదనలకు హాజరు కాకుండా తప్పించుకొని పారిపోయడు. నిందితుడు ప్రవీణ్ ఆచూకీ తెలిసిన వారు రామాయంపేట సీఐ 87126 57933, చేగుంట ఎస్ఐ 87126 5936 నంబర్లకు ఫోన్ చేయాలని సీఐ పేర్కొన్నారు.

◆ షాట్‌పుట్‌లో విద్యార్థికి కాంస్య పతకం

కౌడిపల్లి(నర్సాపూర్): తెలంగాణ రాష్ట్ర 9వ సబ్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ 2023లో మెదక్ జిల్లా షాట్‌పుట్ అండర్12 విభాగంలో మండలంలోని వెల్మకన్న ఉన్నత పాఠశాల విద్యార్థి మీనాక్షి కాంస్య పతకం సాధించినట్లు పీఈటీ రాజేందర్ తెలిపారు. బుధవారం ఈ సందర్భంగా విద్యార్థినిని హెచ్ఎం సరోజ, సర్పంచ్ కాజీపేట రాజేందర్, ఎంపీపీ ఉపాధ్యక్షుడు నవీన్‌గుప్తా, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

◆ నల్లపోచమ్మకు ప్రత్యేక పూజలు



నర్సాపూర్ రూరల్: నర్సాపూర్ పట్టణంలో నల్లపోచమ్మ ఆలయ 8వ వార్షికోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా బుధవారం వేద పండితులు హరిప్రసాద్ శర్మతో కలిసి నీలం మధు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జగదీష్ రమణ, శ్రీశైలం యాదవ్, సూరారం, నర్సింలు, కౌన్సిలర్ లత, యాదవ్, నర్సింలు, నాగేష్, దండు దశరథ్, చెవిటి బాలరాజ్, జింకల ప్రవీణ్, శ్రీకాంత్, ముత్యాలు, బాలు పాల్గొన్నారు.